ప్రజాశక్తి

Vol. 2, no. 43

(Feb. 15, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 43

(Feb. 15, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

ప్రధానిపై అవిశ్వాసం
కాంగ్రెస్‌నాయకులతో సంప్రతించేందుకు ఢిల్లీకి రెండు వర్గాల ప్రయాణం

మద్రాస్, ఫిబ్రవరి 14

మద్రాస్ ప్రధానిపై కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానం విషయమై ఢిల్లీకి డాక్టర్ రాజన్, కళా వెంకట్రావుగారలు రేపు వెళతారు. డాక్టర్ సుబ్బరాయన్ యీరోజే వెళ్ళారు. కాంగ్రెస్ నాయకులతో వీరు చర్చలు సాగిస్తారు.

విశ్వాసరాహిత్య తీర్మానంలో సంతకం చేసినవారి సంఖ్య ఈరోజు 114 కు పెరిగింది. (4 వ పేజీ చూడుడు)

Regd. No. 4486 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 15—2—47 శనివారం [సంచిక 43

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ
ఫిబ్రవరి 16 తేదీ చిలువూరులో

ఫిబ్రవరి 16 వ తేదీన, ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళాసభ డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారి అధ్యక్షతను జరుగుతుంది. సభను డాక్టరు లక్ష్మి యమ్. బి. బి. యస్. గారు ప్రారంభిస్తారు. అఖిలభారత మహిళాసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీమతి హజరాబీగమ్, శ్రీమతి మెల్లీషోర్లింగరు మొదలైనవారు ఉపన్యసిస్తారు. ఊరేగింపు, శిశుప్రదర్శనం మహిళాదళంచే బుర్రకథ, నాటకం ఉంటాయి.

నామినేటెడ్ సభ్యులకు వోటింగుహక్కు కూడదు

సంస్థాన ప్రజామండలి కోరిక - కాంగ్రెస్ నాయకుల వైముఖ్యం

బరోడా, ఫిబ్రవరి 13

బరోడా శాసన సభలోని ప్రజామండలి పార్టీ నాయకుడు కన్హయలాల్ ముజుందార్ దివానుకొక లేఖవ్రాశాడు.

రాజ్యాంగ నిర్మాణసభకు ప్రతినిధులను ఎన్నుకొనేటప్పుడు, బరోడా శాసనసభలో ఎన్నుకొనబడిన సభ్యులతోపాటు, నామినేటు చేయబడిన అధికార సభ్యులుకూడ ఓటు చేయడం అక్రమమని వ్రాశాడు కాని, దివాను గారు దానిని అంగీకరించలేదు. "ఇలాంటి అపహాస అనవసర విభేదాలకు కారణం" అవుతుందన్నారు.

నెహ్రూ పటేల్ ఇందుకు అంగీకరించారట

బరోడాదివాను మిత్రగారు శాసనరాజ్యాంగ సభ నాయదార కమిటీతో జరిపిన సంప్రతింపుల సంగతి చెబుతూ ఇలా అన్నారు:

"బరోడా నుండి వెళ్ళ వలసిన ప్రతినిధులు ముగ్గురిని దామాషా ఓటింగు పద్ధతిని ఎన్నుకోబడాలని అంగీకరించాము. మా చర్చలలో మైనారిటీలకు ఏమ్నజాతులకు ఎలాప్రాతినిధ్యం వస్తుందిఅనేది ఆలోచించాం.

"పండితనెహ్రూ, పటేల్ గారలిలా సలహా లిచ్చారు: మీశాసన సభకు మైనారిటీలను, ఏమ్నజాతులను, నామినేట్ చేసి ఉంటారు. కాబట్టి ఎన్నుకొనబడిన శాసన సభ్యులూ, నామినేట్ చేయబడిన అనధికార సభ్యులూ కలిసిరాజ్యాంగసభ ప్రతినిధులను ఎన్నుకుంటే సరిపోతుంది. అని వారిసూచన.

"నామినేట్ చేయబడిన సభ్యులకు వోటింగు లేక పోతే ఏమ్నజాతులకు ప్రాతినిధ్యం ఉండదు." అని ఈయన ఒక సాకు చెప్పారు.

అస్పృశ్యులకు ప్రత్యేక సంబంధం ఉండాలేవరో చెప్పు ఎన్నిక పెట్టారు. పోనీ అదయినా శాసన సభలోని ఎన్నుకొనబడిన సభ్యులు మాత్రమే పాల్గొంటే కొంతనయం. అదికూడా ఇవ్వడు లేదు. నామినేట్ చేయబడిన అనధికారసభ్యులంటే, రాజుగారికి జోహుకుం అనేవారే అయివుంటారు. ఇలాంటి ప్రజాతంత్ర విరుద్ధపద్ధతిలో సంస్థానప్రజల వాంఛలన్నిటిని విధ్వంసం చేయడం, కాంగ్రెస్ నాయకులందుకు అంగీకరించడం ఏమాత్రం సరికాదు. అందుకనే ప్రజామండలి నాయకుడిందుకు వ్యతిరేకించాడు.

దివానుగారే అభ్యర్థి

ఈ నామినేటెడ్ సభ్యులు వోటు చేయడంవల్ల ఎలాంటి ప్రజాప్రతినిధులు వస్తారో అప్పుడే తేలిపోయింది. ఈ బరోడాదివాను గారు కూడ అభ్యర్థిగా నిలబడుతున్నాడు. అంటే దివానుకూడ ప్రజాప్రతినిధి అవుతాడు.

బరోడాదివాను మిత్రగారు మరొకసంగతి చెప్పారు, కొందరు సంస్థానాధిపతులు, తాము ప్రకటించిన ప్రధాన హక్కులను అంగీకరించకపోతే, రాజ్యాంగసభలో పాల్గొనమన్నారట. కాని అలా అనేవారికి ప్రతిపక్షంగా బరోడా పనిచేసిందట.

వజీరిస్తాన్ ఉద్యోగుల విచారణ

పెషావర్, ఫిబ్రవరి 13

వాయవ్య సరిహద్దురాష్ట్రంలో సంచారం చేసినప్పుడు బ్రిటిష్ ఏజంట్లు, తమ దాసులైన కొందరు కొండజాతినాయకుల సాయముతో అల్లరిచేశారు. నెహ్రూ, గఫార్‌ఖాన్ గారలకు దెబ్బలుకూడ తగిలాయి.

ఆ సందర్భంలో మాలకండ్ ఏజంటును పనినుండి తాత్కాలికంగా తొలగించి విచారణ జరుపుతున్నారు. 16 గురు సాక్షులను విచారించారు. ముద్దాయి పక్షంగా సాక్ష్యం ఈరోజు ప్రారంభమయింది.

కోర్టులలో అసెసర్లు తొలగించాలని సరిహద్దుప్రభుత్వ విజ్ఞప్తి

పెషావర్, ఫిబ్రవరి 13

సెషన్సుకోర్టులలో అసెసర్లను తొలగించాలని సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

1832 నుండి ఈ అసెసర్లపద్ధతి అమలులో ఉంది. క్రిమినల్ కేసులలో వీరు జడ్జికి సాయపడాలని పెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఈ అసెసర్లను రద్దుచేస్తూ చట్టంచేయాలని ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

భారత నావికుల 'స్మారకదినం'
ఫిబ్రవరి 21, 22 లలో జరపమని విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ఫిబ్రవరి 21, 22 తేదీలలో దేశమంతటా భారత నావికుల తిరుగుబాటుకు 'స్మారకదినం' జరపమని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి ఎ. ఎన్. భట్టాచార్య ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"భారతనావికుల తిరుగుబాటుసందర్భంలో వీరమరణం పొందిన వందలకొలదిమందికి ఆ 2 రోజులలో 'జోహార్లు' సమర్పించండి. తిరుగుబాటుకాలంలో జిన్నా, పటేలులు నావికులకు యిచ్చిన వాగ్దానాలు అమలు జరపాలనీ, జైళ్ళలో వున్నవారిని విడుదల చేయాలనీ, ఉద్యోగాలనుండి తొలగించిన వారికి తిరిగి ఉద్యోగాల నివ్వాలనీ తీర్మానాలు చేసి పంపాలి."

డిటెన్యూలతో లాయర్లు కలుసుకో వీల్లేదట!

ప్రభుత్వకార్యదర్శి సమాధానం - లాయర్ల విజ్ఞప్తి

మదరాసు, ఫిబ్రవరి, 14

మదరాసు హైకోర్టు వకీళ్ళు రావు అండ్ రెడ్డి గారలిలా ప్రకటించారు.

"మదరాసు ఆర్డినెన్సు క్రింద అరెస్టయిన 12 గురి పక్షంగా దాఖలు చేసిన పిటీషన్ల విషయమై ఆ డిటెన్యూలను ఇంటర్వ్యూ చేయాలని కోరాము. చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు వీరికి డిటెన్షన్ ఉత్తరువులు ఇచ్చినప్పటికి ప్రభుత్వాన్ని అడగమని చెప్పారు.

"మేము వెల్లూరు జైల్లోని డిటెన్యూలను ఇంటర్వ్యూ చేయడానికి అనుమతి నివ్వవలసిందని ప్రభుత్వానికి ఫిబ్రవరి 5 వ తేదీ వ్రాశాము. ఫిబ్రవరి 11 ప్రభుత్వం జవాబు వచ్చింది. అందులో డిటెన్యూలు కోరలేదు గనక ఇంటర్వ్యూ ఇవ్వమన్నారు. మేము తర్వాత చీఫ్‌సెక్రటరీని స్వయంగాకలుసుకొని చెప్పాము లాభంలేక పోయింది.

"ఈ డిటెన్యూలను నేరస్థులకంటె హీనంగా చూడడం ప్రభుత్వ ఉద్దేశమా? నేరస్థులను లాయర్లు ప్రభుత్వానికి వ్రాయకనే చూడడానికి వీలుంది. ప్రధాని ఆర్డినెన్సులో దారుణంగావున్న షరతులను తొలగించబోతున్నామని చెప్పడం ఇదేనా?

"ఈ డిటెన్యూలే తమకు వ్రాయాలనడం అర్థంలేదు. హైకోర్టుముందు వీరి తరఫున మేము 'హెబియస్ కార్పస్' దరఖాస్తు పెట్టాము. ఇంతమాత్రం చాలు ఇంటర్వ్యూ ఇవ్వడానికి,

"ప్రభుత్వ కార్యదర్శి ఇంటర్వ్యూలు నిరాకరించేముందు మంత్రిగారిసలహా తీసుకోవలసింది. ఈ యదార్థ విషయాలు తెలిపాం, ప్రజలే ఈ విషయంలో ఆందోళన చెయ్యాలి. డిటెన్యూల ప్రాథమిక హక్కులను పునరుద్ధరించాలి."

సమ్మెల విచ్ఛిన్నం కూడదు

కార్మిక తగాదాబిల్లుపై ఢిల్లీ అసెంబ్లీ చర్చ
కార్మికప్రతినిధుల సవరణలకు ప్రభుత్వనిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

కార్మికతగాదాబిల్లుపై ఈరోజు ఖండ సూత్రం వారీగా కేంద్రశాసనసభలో చర్చ ప్రారంభమయింది.

పరిష్కారసంఘంలో ఉండవలసిన ప్రతిసభ్యుడూ హైకోర్టుజడ్జిగా ఉండాలని బిల్లులో ఉంది అందులో అంతేకాక జడ్జివంటియోగ్యత గలవారినెవర్నైనా నియమించ వచ్చునని ఉంది. ఇలా ఉంటే కేసులులేని ఏ వకీలునైనా నియమించడం జరుగుతుందని యన్. యమ్. జోషి ఆ సభ్యులకు హైకోర్టుజడ్జి జీతమివ్వాలని అని సవరణ తెచ్చారు. కాని సవరణ ఓడిపోయింది.

పరిష్కారసంఘానికి తగాదాను తెలియపరచిన సమయంలో, సమ్మె జరుగుతుంటే ప్రభుత్వం ఆ సమ్మెను ఆపుచేయవచ్చును అని బిల్లులో మరొకషరతుంది. దీనిని తొలగించాలని యన్. యమ్. జోషీ సవరణ తెస్తూ ఇలా అన్నారు.

"కార్మికులు తమకుతోచిన మార్గంలో న్యాయం కలిగించుకొనేందుకు వదిలివేసి ఈతగాదాలో కల్పించుకోకూడదు అని ప్రభుత్వం నిశ్చయించుకోవచ్చు. కాని ఈ షరతుంటే అలా జరగదు. మీరు తగాదాను మధ్యవర్తి పరిష్కారానికి పంపనవసరం లేదనుకొన్నప్పటికి, కార్మికులు తమ శక్తితో సమ్మెచేస్తే దానిని ఆపివేయడానికి ఈషరతు అవకాశం కలిగిస్తున్నది. ఆ తగాదా ఎలాంటిది అన్న విషయాన్ని పరిశీలించి ప్రభుత్వం జోక్యం కలిగించుకోదు. కేవలం కార్మికులెప్పుడు తమ బలాన్ని సమ్మెద్వారా ప్రదర్శిస్తారో అప్పుడే ప్రభుత్వం కల్పించుకొని సమ్మెను అక్రమమని నిర్ణయించుతుంది. ఇది సరికాదు."

మరొక సవరణను కూడ యన్. యమ్. జోషీ తెచ్చారు. 'కార్మికతగాదాలో యిరు పార్టీలవారు కోరినట్టయితే, పరిష్కారసంఘానికి పంపాలి." ఈ సవరణను మణిబెన్ కారా బలపరచింది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ సభ్యుడు ప్రభుత్వానికి తాము జోక్యం తీసుకొనేందుకు హక్కుండాలన్నారు.

గురుస్వామి ఈ సవరణను బలపరుస్తూ యిలా అన్నారు:

"ఏదైనా తగాదా ఏర్పడితే ప్రభుత్వం కలుగజేసుకోవలసిందే. కాని ఒక తూరి సమ్మె ఆరంభమైన తర్వాత దానిని ప్రభుత్వం విచ్ఛిన్నం చేయరాదు. ఆ సమ్మె ఒక్కటే కార్మికులచేతనున్న ఆయుధం. ఆ ఒక్క ఆయుధాన్ని మధ్యవర్తి సంఘం చేతికి అప్పగించివేయడానికి అంగీకరించము."

డాక్టర్ జియాయుద్దీన్ సవరణను బలపరుస్తూ, "సమ్మెలు మంచివికాదు కాని, ఆ వున్న ఒక్క హక్కునూ కార్మికులకు లేకుండాచేయడం సరికా"దన్నారు.

ప్రభుత్వ సభ్యుడు జగజీవనరాం పరిష్కారానికి అనుకూలవాతావరణం వుండాలంటే ఆ సమయంలో సమ్మెలుండగూడదంటూ సవరణను వ్యతిరేకించాడు.

మణిబెన్ కారా సవరణను బలపరుస్తూ యిలా అంది:

"ప్రభుత్వం ఒక ఉత్తరువు నిచ్చి సమ్మె నాపుచేయరాదు. నేడు యజమానులు కార్మికుల యెడల సహకార దృష్టిని చూపడంలేదు. ఇలాంటి సమయంలో కార్మికుల చేతనున్న సమ్మె ఆయుధాన్నికాస్తా ప్రభుత్వం కాజేయడం న్యాయంకాదు."

ఈ సవరణలు ఓడిపోయ్యాయి. ఇంకా చర్చ ముగియలేదు. రేపటికి సభ వాయిదా పడింది.

ఇండోచైనా యుద్ధంలో భారతసేనలు లేవు

ప్రశ్నోత్తరాల సమయంలో పండిత నెహ్రూ ఒక ప్రశ్నకిలా సమాధానమిచ్చారు.

"మాకు తెలిసినంతవరకు ఇండోచైనాలో జరుగుతున్న యుద్ధంలో భారతీయులెవరూ పాల్గొనడంలేదు. కాని హనాయ్‌లో జరిగిన పోరాటంలో ముగ్గురు భారతీయులు చనిపోయారు. ఆ విషయాలను విచారణ జరుపుతున్నాము. భారతీయుల ఆస్తినష్టం జరిగిందో లేదో వార్తలులేవు. "ఇండోచైనాలో భారత ప్రతినిధిలేడు."

కొత్తఫ్యాక్టరీ బిల్లు

ఒకప్రశ్నకు సమాధానమిస్తూ జగజీవన్ రామ్ ఇలా చెప్పారు.

"సర్ విల్‌ఫ్రెడ్‌గారెట్ (ఫ్యాక్టరీల సలహాదారు) ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించేందుకు అవసరమైన విషయాలను సేకరించి ఇచ్చారు. సమగ్రమైన ఫ్యాక్టరీబిల్లును ఈసారి సమావేశంలో పెట్టగలమని ప్రభుత్వం ఆశిస్తున్నది."

కులాలులేని స్వతంత్ర దేశం
గాంధీజీ ఊహిస్తున్న సమాజం

కపిలతలి, ఫిబ్రవరి 12

గాంధీజీ ప్రార్థనానంతరం ఇలా ఉపన్యసించారు:

"కుల వర్గ విభేదం లేని ప్రజలు సమైక్యతతో, సఖ్యత, మతవిషయంలో సంపూర్ణ స్వేచ్ఛతో నివసించే స్వతంత్ర భారతదేశాన్ని నేను ఊహిస్తున్నాను. ప్రజలందరూ ప్రభుత్వానికీ, ప్రభుత్వం ప్రజలకూ చెందినదిగా ఉండాలి. ఈ కల నిజం కావడం కోసం పనిచేస్తూనే నేను మరణిస్తాను.

"కులభేదం పోతూనే అస్పృశ్యత పోతుంది. కులమున్నన్నినాళ్ళు అస్పృశ్యులు పై కులం వారు కావాలని కోరుతుంటారు. కాని అది సాధ్యంకాదు. అస్పృశ్యులు తమలో తమకున్న విభేదాలను తొలగించుకోవాలి. పరిశుద్ధంగా ఉండాలి. తమకు ప్రత్యేక హక్కులను సౌకర్యాలను కోరక, హిందూ సమాజంలో వారు కలసిపోవాలి."

హిందువులు ప్రత్యేకకేంద్రాలు ఏర్పరుచుకోరాదు

మరొకప్రశ్నకు సమాధానమిస్తూ గాంధీజీ ఇలా అన్నారు:

"నౌఖలీలోని హిందువులు తాము ప్రత్యేక కేంద్రాలు ఏర్పరుచుకొని, ప్రత్యేక కర్మాగారాలు నిర్మించుకొని వేరుగా పనిచేసుకుంటూ ఉండరాదు. ఇలాచేస్తే విషయుతమైన పాకిస్తానులు దేశమంతా నెలకొంటాయి; పరస్పర యుద్ధాలు పొడసూపుతాయి ఇది స్వతంత్రానికి మార్గంకాదు."

ఆర్డినెన్సుక్రింద అడ్వొకేటు అరెస్టు

మద్రాసు, ఫిబ్రవరి 12

మద్రాసు హైకోర్టులో కమ్యూనిస్టుల తరఫున ఒక కేసులో వాదించుటకు వెళ్ళుతుండగా వి. వెంకట్రామన్ అనే అడ్వొకేటును మద్రాసు పోలీసులు ప్రజారక్షణ ఆర్డినెన్సు అధికారం క్రింద అరెస్టు చేశారు.

ఈయన కార్పొరేషన్ లేబర్ యూనియను అధ్యక్షులు.

దేవరకోటలో అరెస్టులు

బందరు, ఫిబ్రవరి 12

కమ్యూనిస్టు ప్రముఖ ప్రచారకులగు కోగంటి రామకృష్ణయ్య, కనపాటి రత్నం, మంటా భుజంగరావు, మల్లంపాటి ప్రభాకరరావు, మల్లంపాటి మంగయ్య, మంటా సత్యనారాయణ గార్లను దేవరకోట ఎస్టేటు భూమి తగాదాల సందర్భంలో అరెస్టుచేసి రిమాండులో ఉంచారు.

అరెస్టు చేయవచ్చి తుపాకులు కాల్చారు

అమరావతి, (సి. పి.) ఫిబ్రవరి 13

అమరావతి జిల్లాలోని 'రాద్గాంవ్' అనే వూరిలో ఒక కమ్యూనిస్టును అరెస్టుచేయడానికై పోలీసులు ఆయన యింటిని ముట్టడించారు. ఆయన తప్పించుకొని పోతున్నాడనే పేరున తుపాకులు కాల్చారు. ఆ కాల్పులవలన ఒకరు గాయపడ్డారనీ, ఒక రైతును అరెస్టుచేసారనీ తెలుస్తూంది.

కమ్యూనిస్టు అరెస్టు

బెనారస్, ఫిబ్రవరి 13

జనవరి 8 వ తేదీన 'కామ్పూరుడే' జరిపిన సభలో వుపన్యసించాడనే నేరానికి యు. పి. పోలీసులు నేడు బెనారెస్ 'రుస్తుంసార్థి' అనే కమ్యూనిస్టు నాయకుణ్ణి అరెస్టుచేసారు.

ప్రజాశక్తి

1947 ఫిబ్రవరి 15 : శనివారం

బట్టలమిల్లులు వద్దని మంత్రివర్గం పట్టుదల

నాయిగవశేవీన జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో మద్రాసు ప్రభుత్వ టెక్స్టయిల్ విధానంపై చర్చ జరిగింది. దానిలో ప్రధాని ప్రకాశంగారు తమ పాలసీని యిలా సమర్థించారు:

"ప్రతి పరిపాలనా విధానంలోను ఖాదీ కార్మికులకు కూడా తగినసావం కల్పించ...

చల్లపల్లి జమీందారీలో ఉప్పుడుభూముల అమ్మకం

ప్రజల్లో అశాంతిఉన్నట్లు ప్రభుత్వానికి తెలియదట

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

మద్రాసు, ఫిబ్రవరి 13

పి. వెంకటేశ్వర్లుగారు అడిగిన మరో ప్రశ్నకు రెవిన్యూ మంత్రి మిస్టర్ కరణ్ సమాధానం చెబుతూ చల్లపల్లి జమీందారు సాముదాయక భూములను అమ్మినట్లు...

...లలో మూసివాటాలు వాటిని ప్రత్యమంలో ఎందుకుగాను ఉద్దేశించారో అందుకు అవసరం లేకపోయింది. ఈ గ్రామాలలో అశాంతి ఉన్నట్లు ప్రభుత్వమునకు తెలియదు.

మద్రాసు ఎస్టేటు ల్యాండు అక్టు సెక్షన్...



పెట్టుబడిదారీ నాగరికత

ప్రజల విశ్వాసాన్ని కోల్పోవద్దు గవర్నరుకు వంతపాడకండి

ఆర్డినెన్సుపై మంత్రివర్గానికి హెచ్చరిక

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు

రాజుపాలెం, ఫిబ్రవరి 12

కర్నూలుజిల్లా కాంగ్రెసుకమిటీ సభ్యుడు శ్రీ యన్. రంగారెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

మద్రాసు ప్రధాని ప్రకాశంపంతులుగారు...

...కార్యవర్గ సభ్యుడు శ్రీ యెద్దుల శేరెడ్డి యిలా ప్రకటిస్తున్నారు:

"ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం జారీచేసిన నూతన ఆర్డినెన్సు కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగకరంగావుంది. తమలాంటి ప్రజా ప్రభుత్వం పైననే యిట్టి ఆర్డినెన్సును ప్రకటించడం శోచనీయంగావుంది కాబట్టి కాంగ్రెసు తన సత్సాంప్రదాయాల్ని నిలబెట్టుకొని ప్రజల సానుభూతిని పొం...

మాజీ జిల్లాబోర్డు సభ్యుడు

తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు

గుడివాడ కోపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడు

తాలూకా ఆహార కమిటీ సభ్యుడు

'భారతవైశ్య' సంపాదకుడు

గన్నవరం ముస్లింలీగ్ కార్యదర్శి

తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు

రైతులపై మందసా ఎస్టేటు దాడులు

జప్తులమిషతో జమీందారీ నౌకర్ల దౌర్జన్యాలు

మందసా, ఫిబ్రవరి, 11

మందసా ఎస్టేటులో శిస్తుల, బకాయిల వసూళ్ళపేరుతో రైతులపై పెద్దయెత్తున దౌర్జన్యాలు సాగుతున్నాయి. వారంరోజుల నుండి గ్రామాలపై దాడి ప్రారంభమయింది. రోజుకొక్కొక గ్రామంపై బడి అక్రమంగా జప్తులుచేసి ప్రబలమ భయపెట్టచూస్తున్నారు. ఇప్పటికి అంబుగాం, మదనాపురం, నిడ్డూవు, రాశపద్ర గ్రామాలలో స్వైరవిహారంగా జరిగినట్లు తెలుస్తున్నది.

అంబుగాంలో జప్తువారంటు చూపకుం...

కృష్ణాజిల్లా మోటారు కార్మికుల విజయం

బెజవాడ, ఫిబ్రవరి 12

కృష్ణాజిల్లా గుడివాడ బ్రాంచి మోటారు కార్మికులు 1-2-47 వ తేదీనుండి 6 వ తేదీ వరకు తమ కోర్కెల విషయమై సమ్మె జరిపారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ మణిగారి సమ...

ఉపాధ్యాయుల అసంతృప్తి

జీతాలస్కేళ్ళు పునరాలోచించాలి

వానిరి, ఫిబ్రవరి 10

ఆత్మకూరుతాలూకా, బోర్డుప్రాథమికోపాధ్యాయ యూనియన్ సమావేశము 9-2-47 న వానిరి గ్రామములో యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. పంచల నృసింహరావుగారి అగ్రాసనాధిపత్యమున జరిగింది.

జీతముల స్కేళ్ళవిషయమై పునరాలోచించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కనీస యోగ్యతగల ఉపాధ్యాయునికి కనీస జీతము అధమ పక్షము రూ 30 లు అయినా...

ఏ దేశమేగినా ఎందు కాలిడినా ....

రాష్ట్రేతరాంధ్రులు సైతం తెలంగాణాకు సానుభూతి, సహకారాలు ప్రకటిస్తున్నారు

కడియం ఆవకు మురుగు కాలువ త్వ్వాలి

ప్రజాశక్తి చందా వివరాలు

శ్రీమతి స్వరాజ్యలక్ష్మి ప్రచారం

గోధుమల్లేవు ఇసుకతినండి

రాయదుర్గం తాసిల్దారు దురుసుతనం

అసమ్మతిగా ప్రజల హర్తాళ్

రాయదుర్గం, ఫిబ్రవరి 13

రాయదుర్గంలో (బళ్ళారిజిల్లా) కొన్ని నెలలనుంచీ గోధుమలు, పంచదార, కిరసనాయిలు, బెల్లం మొదలైన జీవితావసర వస్తువులు దొరకక, ప్రజలు నానాబాధలు పడుతున్నారు. బళ్ళారిజిల్లా కలెక్టరుగారి ఆజ్ఞానుసారం, నిన్న కో.ఆపరేటివ్ స్టోర్సులో...

...వారంలో జిల్లా ఆఫీసరు ... రణ చేసినారు. తమ ... మంగా కోటా యివ్వబడిన ... చేస్తామని చెప్పినారు.

దీనిపై కోటాదారు చేనేత ... పంఘువర్యులపై కిశబూని ... బూతులు తిట్టించటం, దౌర్జన్యం చేయ...

జీవితావసర వస్తువులకు ప్రజల పాట్లు

ఆహారసంపూర్ణం ధాన్యసేకరణ పనిలేదు

వర్తకులను గద్దిస్తూ ప్రజల విజ్ఞప్తి

కొబ్బరినూనె మచ్చుకైనా లేదు

నూలు వ్యాపారి అక్రమాలు

చైనా అంతర్యుద్ధం

మధుర కుట్రకేసు నిందితుల నిధి

..క్కరయ్యచెట్టియార్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 12

మధుర కుట్రకేసు నిందితుల సహాయక ..వు అధ్యక్షులు శ్రీ చక్కరయ్యచెట్టియార్ ..విధంగా ప్రకటిస్తున్నారు:

"'మధుర కుట్రకేసు' నిందితుల కేసు ..కై సహాయక నిధి ప్రోగుచేసేటందుకై ..యాలను విచారించేటందుకు నిన్న ..ద్రాసు రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు ..సులో వేరువేరు పార్టీలకు చెందిన పట్టణ ..ముఖులు సమావేశం అయ్యారు. ఈకుట్ర ..సు పేరున అనేకమంది కార్మికనాయకుల ..జకీయ నాయకుల ప్రాణాలు ప్రమాదంలో ..న్నాయి.

"పైన చెప్పిన కేసుకై నిధి ప్రోగుచేయ ..కై తీర్మానించడమైంది. సంఘానికి ..ధ్యక్షులుగా వి. చక్రయ్య చెట్టియార్, ..ర్యదర్శిగా యస్. కృష్ణమూర్తి (అడ్వొకేట్) ..శాధికారిగా వి. మహద్రమ్మగార్లు ఎన్నుకో..న్నారు.

ఆర్డినెన్సు పాలన అంతరించాలి

..ంగాల్ అసెంబ్లీలో కాంగ్రెసు

కలకత్తా, ఫిబ్రవరి, 13

..పోయిన ఆరు మాసాల లోను ..లో ప్రకటించబడిన 14 ఆర్డినెన్సుల.. ..నేడు బెంగాల్ అసెంబ్లీలో ..క సభ్యులు తీర్మానాలు తెచ్చారు. .. – భద్రతం రక్షణ" అనే పేరుతో .. పౌరసత్వహక్కులు నిర్మూలించారు. ..గ్గం ఈవిధంగా తన చేతిలోని అధి.. దుర్వినియోగ పరచింది. ఇంకదాని ..లో ఇట్టి విస్తారి కారాలను వుంచలేము. .. ప్రతిపక్ష సభ్యులు ఆర్డినెన్సు .. తీవ్రంగా ఖండించారు.

..ప్యనిష్టు సభ్యుడు జ్యోతిబాసు ఆర్డి.. ప్రయోగాన్ని నిరసిస్తూ:

"..కాటులో లీగ్ ప్రజల పౌరసత్వ ..లను అపహరించిన ప్రభుత్వంతో ..కుకొంది" - అన్నారు.

..రావి: ఆపోరాటాన్ని నేను ఖండిస్తు..న్నాను.

..యిజమ: పౌరస్వత్వ హక్కులకై ..లో లీగ్ జరుపుతున్న పోరాటాన్ని .. మరావర్ధి సమర్ధిస్తున్నామంటూరు. ..పున అయినే ఆదేమాదిరి ఆర్డినెన్సు ..కటిస్తున్నారు: ప్రజల పౌరసత్వ ..లను అపహరిస్తున్నారు.

..త్వ పక్షంవారు ఆ ఆర్డినెన్సులు ..సంఖ్యాకుల హక్కులనే రక్షిస్తూ ..తరంచేత ప్రతికక్షులు అణిందించవలసిన ..వసరం వుందని వింతవాదం చేశారు.

చర్చ రేపు కూడా వుంది.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన

మద్రాసుప్రధాని తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 13

దేశాన్ని భాషను ఆధారంగా తీసుకొని, ..శాస్త్రాలుగా విభజించాలంటూ మద్రాసు ..సెంబ్లీలో ప్రధాని ఒకతీర్మానం ప్రవేశ ..పెట్టబోతున్నారు. తీర్మానపాఠమిది.

"దేశానికి రాజ్యాంగం తయారు చేసే ..ముందుదేశాన్నిభాషాప్రయుక్త రాష్ట్రములుగా ..భజించడం అవసరమనీ వెంటనే ..ఈసమస్యను రాజ్యాంగసభ ఎత్తుకోవాలనీ ..సభ అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని ..రాజ్యాంగసభకు అందజేయుటకు ప్రభుత్వ ..కి సంకోచిస్తున్నాము."

గోవాలో అరెస్టులు

బెల్గాం ఫిబ్రవరి 13

డాక్టర్ రామమనోహర లోహియా గోవా ..పట్టణంనుండి ప్రాసిన లేఖ ప్రకారం ..గోవా పోలీసులు అనేక ..పెను..దింద్లను ..చేశారు. ఈసందర్భంలో "కోరియన్ ..(3 ప్రస), అనంతకోలి, రాంపియారిమ్ ..కొండపి అరెస్టు చేశారు.

ఆటంబాంబు రాజకీయాలు

కొనసాగించడానికి అమెరికా తాపత్రయం

ఆయుధవిసర్జన కార్యక్రమాన్ని కుంటుపరుస్తూ భద్రతాసంఘంలో తీర్మానం

న్యూయార్కు, ఫిబ్రవరి 14

ఆయుధవిసర్జన ఉపసంఘానికి పరమాణు శక్తి ఉపసంఘ వ్యవహారాల్లో ఏలాంటి జోక్యం ఉండకూడదని భద్రతాసంఘంలో అమెరికా ఇటీవల ఒక వాదనను లేవదీసింది. సోవియటు ఈ వాదనను వ్యతిరేకించింది. అమెరికా ప్రతినిధి వారెన్ఆస్టిన్ తన వాదనను ఈదిగువ తీర్మానరూపంలో పెట్టారు:

"ఆయుధవిసర్జన విషయమై మిత్రరాజ్య సమితి మహాసభ చేసినతీర్మానాన్ని అమలులో పెట్టడానికి తగిన ఏర్పాటులను గురించి మొట్టమొదట ఆలోచించడానికి, ఆ తరువాత పరమాణుశక్తి ఉపసంఘ రిపోర్టును చర్చించడానికీ భద్రతాసంఘంతీర్మానిస్తూంది."

"ఆయుధవిసర్జనను అమలుజరపడానికీ, దానికి భంగం కలుగకుండా చేయవలసిన నిబంధనలను గురించి భద్రతాసంఘానికి సూచనలు చేయడానికీ ఒకకమిషనను నియమించడానికై తీర్మానిస్తూంది. ఈ సూచనలను మూడు నెలల్లో చేయాలి.

"పరమాణుశక్తి ఉపసంఘానికి చెందిన విషయాల్లో ఈ కమిషన్ జోక్యం కలిగించుకోకూడదు." మిలిటరీ కమిటీ తన పని త్వరలో ముగించాలని కూడా ఈ తీర్మానం కోరింది.

సోవియటు విమర్శ

ఈ తీర్మానాన్ని బ్రిటన్, అమెరికాలు తమ పంఖ్యాబలంతో నెగ్గించుకున్నారు. రష్యా ప్రతినిధి వోటింగులో పాల్గొనలేదు, తీర్మానాన్ని వీటో చేయనూలేదు.

"ఆయుధవిసర్జన కమిషన్ను నియమించాలన్న సూచనను సోవియటు బలపరుస్తూంది. డిసెంబరులోనే మేము మా సూచన చేశాము. కాని, ఆయుధవిసర్జన సమస్య నంతటినీ దీనికి వప్పగించకుండా, ఈ తీర్మానంలో దీనిని ఒకవిధంగా పరమాణుశక్తి ఉపసంఘానికి పోటీసంస్థగా చేస్తున్నాయి. ఈ రెండింటిలో ఏ యే సమస్యలు దేనికి చెందాలి అన్న వాదోపవాదాల్లో పడ్డామంటే చాల ప్రమాదం సంభవిస్తుంది," అని సోవియటు ప్రతినిధి హెచ్చరించాడు.

అమెరికా ఆటంబాంబు రాజకీయాలు

ఆయుధవిసర్జన కమీషన్ గురించి భద్రతా సంఘంలో చాలరోజులుగా చర్చలుసాగాయి. మొదట్లో అమెరికా ప్రతినిధి పరమాణు కంట్రోలు విషయం ముందుగా తేలనిదే ఆయుధ విసర్జననుగురించి ఆలోచించడానికి వీలులేదని వాదించాడు. తరువాత ఆవాదనను మానుకొని ఆయుధవిసర్జన కమీషనుకు పరమాణుశక్తి విషయాల్లో జోక్యం ఉండకూడదనే వాదన ప్రారంభించాడు.

మిత్రరాజ్యసమితి మహాసభ తీర్మానానికి ఈ వాదన విరుద్ధమని సోవియటు ప్రతినిధి గ్రోమికో వ్యతిరేకించాడు. ఆటంబాంబు మొదలైన ఆయుధాలవిసర్జనను,కంట్రోలును అమలు జరపడానికి తగిన ఏర్పాటులుభద్రతా సంఘం త్వరలోనే తీసుకోవాలనీ, ఈవిసర్జనగురించి ముసాయిదా నిబంధనలను ముందుగానే తయారు చేయుటం ద్వారా పరమాణుశక్తి ఉపసంఘం తన పనినిత్వరగా ముగించడానికి అవకాశం కలిగించాలనీ మిత్రరాజ్యసమితి తీర్మానం స్పష్టంచేసింది. ఆయుధవిసర్జన సమస్యనంతటినీ ఏకైక సమస్యగా చూడాలనీ, ఇతర ఆయుధాలతో పాటు అటం ఆయుధాల విషయం కూడా ఒకే సంస్థ పరిష్కరించాలని దీనిభావం.

ఈ విషయాన్ని అమెరికావారు అప్పుడు గుర్తించలేదట. భద్రతాసంఘ సమావేశం ప్రారంభమయేనాటికి గుర్తించారట. అందుకనే అప్పుడులేని వ్యతిరేకత ఇప్పుడు ప్రదర్శించారు.

దీనిలోని అసలు రహస్యం వేరు. పరమాణుశక్తి విషయాల్లో అంతా తనదే రాజ్యంలా చేసుకోడానికి పరమాణుశక్తి ఉపసంఘాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని అమెరికావారి ఉద్దేశం. అదృష్టితోనే ఈ ఉపసంఘ వ్యవహారాల్లో మరేసంస్థకూ జోక్యం ఉండకూడదనే వాదన.

ప్రధానిపై అవిశ్వాసం

ప్రధాని ఢిల్లీనుంచి వచ్చింతర్వాత సమావేశం

మదరాసు, ఫిబ్రవరి 13

ప్రధాని ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీలోనిఅధికసంఖ్యాకులు ఉపపాదించి, పార్టీ సమావేశం జరపమని కోరినవార్తపై ప్రకాశంగారిలాఅన్నారు:

"నేను 16వ తేదీ ఆహార మంత్రులసభకు ఢిల్లీ వెడుతున్నాను. అక్కడినుండి తిరిగి వచ్చింతర్వాత ఈ విషయం ఆలోచిస్తాను."

ఓ. పి. రామస్వామి రెడ్డియార్

పార్టీ నాయకత్వానికి అభ్యర్థి

ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానంతో పాటు ఈ క్రింది తీర్మానాన్నికూడ కాంగ్రెస్ పార్టీలోని అధిక సంఖ్యాకులు పార్టీ అవసర సమావేశంలో ఉపపాదించ నిశ్చయించారు

"మదరాసు కాంగ్రెస్ శాసనసభా పక్షానికి నాయకుడుగా మందూరు పి. రామస్వామి రెడ్డియారిని ఎన్నుకోవాలి. అయితే ఈ ఎన్నికకు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఆమోదించవలసి ఉంటుంది. ఆయనగారినే తమ సలహామీద మంత్రివర్గం నిర్మించమనికూడ కోరడమైనది."

జీవిత ప్రమాణాన్నిబట్టి జీతాలు పెంచాలి

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల విషయమై కౌన్సిల్ తీర్మానం

మదరాసు, ఫిబ్రవరి 12

మదరాసు కౌన్సిల్‌లో ఈరోజు ఆర్. సూర్యనారాయణరావు ఒక తీర్మానం తెచ్చారు:

"నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల జీతాల కొత్త స్కేలు సంతృప్తికరంగాలేవు ముఖ్యంగా ఎయిడెడ్ స్కూలు టీచర్ల జీతాలు బొత్తిగా సంతృప్తికరంగాలేవు. కాబట్టి జీవిత ప్రమాణానికి అనుగుణంగా జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

మార్చి 1వ తిరిగి ఇది చర్చింపబడుతుంది.

భూమి ఆస్తిపై స్త్రీల హక్కు బిల్లు

అసెంబ్లీలో భూమి ఆస్తిపై స్త్రీల హక్కు బిల్లును కె. భాష్యంగారు ప్రవేశపెట్టారు.

1937 లో హిందూ స్త్రీల ఆస్తి హక్కుల చట్టాన్ని కేంద్రప్రభుత్వం చేసింది. అందులో భూమి ఆస్తిపై స్త్రీలకుహక్కు విషయంలేదు. అందుకనిఆచట్టంభూమిఆస్తివిషయంలో అమలు వర్తించదని ఫెడరల్ కోర్టు నిర్ణయించింది. భూమి ఆస్తిపైకూడ హక్కు ఉండేట్టు చేయడమే ఈ బిల్లు ఉద్దేశమని భాష్యంగారు చెప్పారు. ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని నిర్ణయించారు.

ప్రపంచ యువజన ప్రతినిధుల రాక

మ్యాఢిల్లీ, ఫిబ్రవరి 12

భారతదేశ పరిస్థితులను తెలుసుకొనేటందుకై ఇక్కడికి వచ్చిన ప్రపంచయువజన ప్రతినిధులసంఘ సభ్యులు నేడు పత్రికా ప్రతినిధులసభలో ప్రసంగించారు. ప్రతినిధి సంఘ నాయకుడైన ఓ. ఎమ్. ఓలెసన్ ఇల్లాగ అన్నారు:

"అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మమ్మల్ని ఆహ్వానించింది. దేశంలోని అన్ని తరహాల విద్యార్థి - కార్మిక-కర్షక యువక సంఘాల వారితోనూ పరిచయం కలిగించుకొని దేశాన్నెదుర్కొంటూన్న సమస్యలను అర్థంచేసుకోగలుగుతామని మేము ఆహ్వానాన్ని అంగీకరించాము. మేము ఇక్కడవుండే ఆరువారాలలో అన్ని సమస్యలూ తెలుసుకోవడం కష్టమే అయినా ప్రయత్నిస్తాము. మాకీదేశంలోని అంతరంగిక సమస్యలలో కలగచేసుకొనటం ఎంతమాత్రం ఇష్టం లేదు."

సోవియటు ప్రతినిధి (శ్రీ) ఓల్గా బెల్చికినా ప్రపంచ యువజన ఫెడరేషన్ చరిత్రనంతా పర్యావలోకనం చేసి, ఇల్లా చెప్పింది:

"ప్రపంచ శాంతి రక్షణకు, ప్రజాతంత్ర రక్షణ హక్కులకు పనిచేయడంలో పరస్పర సహకారం ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని రెండో ప్రపంచయుద్ధ కాలంలో అన్ని దేశాల యువకులు గ్రహించారు. దాని ఫలితమే ప్రపంచ యువజన ఫెడరేషన్ సంస్థ. దీనిలో నేడు 63 దేశాల ప్రతినిధులు ఉన్నారు."

పెద్ద బహిరంగసభ జరుపబడింది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అధ్యక్షతవహించారు. సభలో శ్రీమతి పండిట్ ఈ విధంగా ఉపన్యసించారు:

"ప్రపంచ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు శతధా విచ్ఛిన్నం అయినాయి. భవిష్యత్తు చాల దుర్గాహ్యంగా వుంది మేము ప్రపంచ ప్రజలందరితో స్నేహాన్నే కోరుతున్నాం. ప్రపంచం స్వతంత్రంగావాలనే మా కోరిక."

సమావేశంలో మాట్లాడుతూ సోవియటు ప్రతినిధి ఓల్గా ఇల్లా చెప్పింది:

"భారత ప్రజలు సోవియటు దేశానికి పరమ మిత్రులనే మేము భావిస్తున్నాం."

ఈ ప్రతినిధుల సంఘం ఇదనుండి పరాపరి కలకత్తా వెళ్ళారు.

బీహార్ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం

పాట్నా, ఫిబ్రవరి 13

నిన్నను బీహార్ అసెంబ్లీలో మంత్రివర్గం మీద విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రతిపక్ష నాయకుడు ఇస్మాయిల్ ఇల్లాగ చెప్పారు:

"బీహార కాంగ్రెస్ మంత్రులు సకాలంలో తగు చర్యలు తీసుకొనకపోవడమే ఆ ఘోర హత్యలకు కారణం అయింది. కాంగ్రెసు మంత్రులు అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే శ్రీరామనవమి ఉత్సవాలలో కొన్నిచోట్ల చిన్నచిన్న కలహాలు రేగినాయి. తర్వాత పాట్నావచ్చినప్పుడు జయప్రకాష్ ప్రజలను ఉద్రేకపరుస్తూ ఉపన్యాసాలిచ్చాడు. పెను వెంటనే అందనాలో కొట్లాటలు జరిగినాయి. దానిపై శాసనసభలో నిరసన తీర్మానంకూడా ప్రవేశపెట్టబడింది. తర్వాత ముజఫర్పూర్ జిల్లాలో సేపీదాద్‌లో ఘోరమైన హత్యాకాండ జరిగింది. వీటన్నింటిని నిలపడానికి మంత్రులు శ్రద్ధ చేయలేదు. గవర్నరు పట్టించుకోలేదు.

"సమయం వచ్చినప్పుడు సేనలనుపంపి దురంతకులను శిక్షించడానికి బదులు ప్రధాని బ్రిటిష్ సేనలను పంపనవీ, ప్రజలను ప్రార్థించి కలహాలు నిలుపుతాననీ అంటూ పుణ్యకాలందాటపెట్టారు.

"కల్లోలాలు వచ్చాక కూడా మంత్రివర్గం సముచితంగా వ్యవహరించలేదు.

"కల్లోలాలను విచారించేటందుకు నిష్పాక్షిక విచారణ సంఘం నియమించబడాలి. ముస్లిములలో మాటికి పదిమందికైనా ఆయుధాలివ్వాలి. ముస్లిములందర్నీ కేంద్రీకరించాలి.

ఫ్రాన్సుకు అమ్మిన పారచూట్లు బ్రిటనువట

భారతప్రభుత్వ సంజాయిషీ

మ్యాఢిల్లీ, ఫిబ్రవరి 13

వీట్-నామ్‌పై యుద్ధంచేస్తున్న ఫ్రెంచి మిలిటరీ అధికారులకు భారత ప్రభుత్వ దేశ రక్షణశాఖవారు అయిదువేల పారచూట్లు అమ్మారని 'పీపుల్స్‌ఏజ్' లోగడ ఒకవార్త ప్రకటించింది. ఈ వార్త నిరాధారమని అధికారవర్గాలు తనతోచెప్పినట్లు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఒకవార్త ప్రకటించాడు. దాని మీద మ్యాఢిల్లీ విలేఖరి మరికొంత విచారణ జరిపి పారచూట్లు అమ్మినమాట నిజమే అనీ, కాని అయిదువేలుకాదు మూడువేలు మాత్రమే అమ్మారనీ మొన్న నొకవార్త పంపాడు (ఈనెల 11వ తేదీ ప్రజాశక్తి)

ఈ విషయమై భారత ప్రభుత్వం ఈవేళ ఒక ప్రకటన చేసింది:

దేశరక్షణశాఖవారు అయిదువేల పారచూట్లను ఫ్రెంచి అధికారులకు అమ్మారన్న వార్త, వీట్-నామ్‌పై యుద్ధానికి భారత ప్రభుత్వంకూడా తోడ్పడుతుందన్న అపవాదు కలిగిస్తుందని ఈ ప్రకటన తెలిపింది.

కాని,నిజమేమిటంటే-అమ్మినవి అయిదు వేలుకాదు, మూడువేలేనట. "అవి బ్రిటిష్ ప్రభుత్వానికి చెందినవి. ఇండోచైనాలో ప్రస్తుత పరిస్థితులు ఏర్పడకపూర్వం నిర్ణయిందుకున్న రూల్సు ప్రకారమే ఫ్రెంచి వర్తక కమిషనుకు ఈ అమ్మకం జరిగింది.

"ఈ విషయాన్ని తమదృష్టికి తేగానే, ఇకముందు, తమ ఉత్తరువులు లేకుండా ఇలాంటి అమ్మకాలేవీ జరుగకూడదని భారత ప్రభుత్వంవారు ఆజ్ఞాపించారు", అని ఈ ప్రకటన తెలిపింది.

హో-చి-మిన్ ప్రభుత్వాన్ని ఫ్రెంచి ప్రధాని గుర్తించడట

పారిస్, ఫిబ్రవరి 13

"వీట్-నామ్‌లో హో-చి-మిన్ నాయకత్వంక్రింద ఉన్న ప్రభుతంతో మాకేలాంటి ప్రసక్తిలేదు." అని ఫ్రెంచి సోషలిష్టుప్రధాని పాల్ రెమాడియర్ ఈవేళ పత్రికావిలేఖరుల సభలో ప్రకటించాడు. ఉభయపక్షాలు చేసుకున్న ఒడంబడికను తప్పకుండా అమలు జరుపుతుందనే నమ్మకాన్ని ఈ ప్రభుత్వం కలిగించేదట. హో-చి-మిన్ తరపున పారిస్‌లోని వీట్-నామ్ ప్రతినిధివర్గం వీట్-నామ్ యుద్ధవిరమణను సూచిస్తూ ఇటీవల పంపిన పత్రాన్ని కాసు లెక్కచేయుడలచుకోలేదట.

ఫ్రెంచియూనియన్ రాజ్యాంగంలో ఇండోచైనా ప్రజల స్వాతంత్ర్యాన్నే మేముకూడా వాంఛిస్తున్నాము" అని రెమాడియర్ అన్నాడు.

హో-చి-మిన్ నాయకత్వం క్రింద ఉన్న ప్రజాప్రభుత్వాన్ని పడద్రోసి, దాని స్థానంలో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్నొకదానిని నెలకొల్పాలని ఫ్రెంచి మిలిటరీ, సామ్రాజ్యవాదవర్గాలు కుట్రలుసాగిస్తున్నారు.

అమ్మినసరుకు తమదికాదనీ అదివెనుకటి రూల్సు కిందజరిగిందనీ చెప్పుకోవడంబాధ్యతగలవారికి తగదు. ఏది ఏలాగున్నా, ఇప్పుడు తీసుకున్న చర్య మొదట్లోనే తీసుకుంటే, వీట్-నామ్ సోదరులస్వాతంత్ర్య పోరాటానికి దెబ్బతీసే ఈ అమ్మకానికి ఇండియాదేశ రక్షణశాఖ ఒక సాధనమయ్యే దుస్థితిపట్టి ఉండకే పోయేది.

"వీట్-నామ్‌నుంచి హైకమీషనర్‌ద్వారా వచ్చే వార్తలన్నీ వీట్-నామ్ సేనలు బందిపోటు దారులనీ, విదేశీయుల ప్రోత్సాహాన ఫ్రెంచివారిని చంపుతున్నారనీ చిత్రిస్తాయి. ఆ ప్రచారంచేత ఫ్రాన్సులో ప్రజలు వీట్-నామ్ విషయాలను స్పష్టంగా గ్రహించలేకపోతున్నారు. ఫ్రెంచిదేశపు యువకులు వీట్-నామ్‌లో జరుగుతున్న మిలిటరీ చర్యలను ఖండించారు. ఇప్పుడు హైకమీషనరును ఫ్రాన్సు పిలిపించివేసినట్లు వార్త విన్నాం. త్వరలోనే అక్కడ శాంతి పరిస్థితులు ఏర్పడగలవని ఆశిస్తున్నాం"

వీట్-నామ్‌కు సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఫ్రెంచి ప్రతినిధి జీన్ లాటిస్సీ ఇల్లా చెప్పారు:

ప్రపంచ యువజన ప్రతినిధుల సంచారం

లక్నో, ఫిబ్రవరి 13

ప్రపంచ యువజన ప్రతినిధుల సంఘంవారు నేడు కలకత్తా వెడుతూ లక్నోలో దిగారు. స్థానిక విద్యార్థి సంఘాలవారు బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు. మధ్యాహ్నం వీరిరాక సందర్భంలో

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, ...

END OF ISSUE